భూ సమస్యల పరిష్కారానికి గ్రామసభలు : జెసి

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో భూ సమస్యల పరిష్కారానికి గ్రామ సభలను నిర్వహిస్తున్నామని జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 470 రెవెన్యూ గ్రామాలకు గాను ఇప్పటి వరకు 138 గ్రామాలలో రీ సర్వే పూర్తి చేశామని పేర్కొన్నారు. రీసర్వే పూర్తయిన గ్రామాలలో భూ సమస్యలు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించడమైనదని తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించుటకు సిద్ధంగా ఉందని చెప్పారు. ఈ గ్రామ సభలు ఈనెల 18వ తేదీ నుండి ప్రారంభమై 30 రోజుల ప్రభుత్వ దినాలలో నిర్వహిస్తామన్నారు. ప్రతి సర్వే పూర్తయిన గ్రామంలో గ్రామ సభ నిర్వహించే తేదీలను చాటింపు ద్వారా ముందస్తుగా తెలియపరుస్తామన్నారు. తహశీల్దార్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్, మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వేయర్‌తో కూడిన అధికారుల బృందంతో గ్రామసభ నిర్వహిస్తున్నదన్నారు. గ్రామసభల్లో స్వీకరించిన అర్జీలను అధికారులు నిర్ణీత గడువు లోపల పరిష్కరిస్తారని తెలిపారు. రీసర్వే పూర్తయిన 138 గ్రామాల రైతులు తమ గ్రామంలోని గ్రామసభలో పాల్గొని ఈ సర్వేలో తమకు వచ్చిన సమస్యలను అధికారులకు అర్జీ ద్వారా విన్నవించుకొని సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా కోరారు.

నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న కాంట్రాక్టు కార్మికులు

నల్లబ్యాడ్జీలతో ఆర్‌టిపిపి
కాంట్రాక్టు కార్మికుల నిరసన

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఎపి జెన్‌కోలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల ప్రధాన సమస్యలైన గ్రేడ్ చేంజ్, పిఆర్‌సి అరియర్స్, సర్వీస్ ఇన్సెంటివ్ పునరుద్ధరించాలని డిమాండ్స్ మీద యాజమాన్యం నిర్లక్ష వైఖరికి నిరసనగా ఎపిఎలక్ట్రిసిటీ వర్కర్స్ యూనియన్ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని ఆర్‌టిపిపిలో కాంట్రాక్టు కార్మికులు నల్లబ్యాడ్జీలుధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎపి ఎలక్ట్రిసిటీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస సుబ్బిరెడ్డి, యూనియన్ ఆర్‌టిపిపి ప్రాంతీయ అధ్యక్ష, కార్యదర్శులు వి.గంగయ్య, డి.పుల్లారెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను అనేకమార్లు ఎపి జెన్‌కో యాజమాన్యం దృష్టికి తెచ్చామని, అయినా స్పందన లేదన్నారు. కార్మికుల సమస్య మీద విద్యుత్ మంత్రిని కలిసి విన్నవించినా ఫలితం లేకపోవడంతో నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరై నిరసన తెలుపుతున్నామని పేర్కొన్నారు. 2022లో జరగాల్సిన వేతన సవరణ 16 మాసాలు ఆలస్యంగా 2023 ఆగస్టులో వేతన సవరణ మాత్రమే చేసి అరియర్స్‌ను ఇవ్వలేదన్నారు. విద్యుత్ యాజమాన్యాలు కాంట్రాక్టు కార్మికుల విషయంలో నిర్లక్ష్యం చూపిస్తున్నాయని తెలిపారు. అరియర్స్ ఉద్యోగుల విషయంలో ఒకలా కాంట్రాక్టు కార్మికుల విషయంలో మరోలా వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వేతన సవరణ 2022 ఏప్రిల్ నుండి వర్తింప చేసి పర్మినెంట్ ఉద్యోగులకు విడతల వారీగా పిఆర్‌సి అరియర్స్ బకాయిలు చెల్లిస్తున్నారని, కాని తక్కువ వేతనాలు పొందుతున్న కాంట్రాక్టు కార్మికులకు అరియర్స్ ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. అరియర్స్ ఇవ్వకపోవడం వల్ల ఒక్కో కార్మికుడు సుమారు రూ.లక్ష వరకు నష్టపోతున్నారని పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వంలో 2018 సంవత్సరంలో జరిగిన వేతన సవరణ పది సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న ప్రతి కార్మికుడికి సర్వీస్ ఇన్సెంటివ్ కింద నెలకు రూ.ఐదు వందల నుండి రూ.వెయ్యి ఇచ్చేవారని తెలిపారు. 2023లో గత ప్రభుత్వ హయాంలో దాన్ని కూడా తొలగించారని దాని వెంటనే పునరుద్ధరించాలని కోరారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమబాట పట్టడానికి వెనుకాడమన్నారు. కార్మికుల నిరసనకు ఎపి పవర్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ఎస్.జి.శేఖర్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మిక సంఘం నేతలు వెంకట రమణ, పవన్, రాజు, రమణయ్య, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

'సాయి'లో 'మ్యాట్ ల్యాబ్'పై వర్క్‌షాప్

ప్రజాశక్తి-రాయచోటి

ఇంజినీరింగ్ విభాగంలో మ్యాట్ ల్యాబ్ రియల్ టైం అప్లికేషన్ కీలకమైనవని సాయి ఇంజినీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం నాడు మ్యాట్ ల్యాబ్ అండ్ అప్లికేషన్స్ అనే అంశంపై రెండు రోజులవర్క్ షాప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్‌గా ప్రొద్దుటూరు గౌతమి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు హాజరయ్యారు. ఈ వర్క్‌షాప్ ప్రారంభోత్సవం సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ మ్యాట్ ల్యాబ్ అంశంపై, తెలిసిన టెక్నాలజీ అంశాలను మరొక ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు తెలియజేయడానికి విచ్చేసిన గౌతమి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులను అభినందిస్తూ, ప్రతి విద్యార్థి ఇంజినీరింగ్ విద్యను అభ్యసిస్తున్న సమయంలో ఏదో ఒక అంశంపై సెమినార్ గాని, వర్క్‌షాప్‌కు గాని హాజరై తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించే ప్రయత్నం చేయాలని తద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్ అంశాలపై పట్టు సాధిస్తారని అభిప్రాయపడ్డారు. ఈ వర్క్‌షాప్‌కు హాజరైన రిసోర్స్ విద్యార్థులు మ్యాట్‌ల్యాబ్ ఆవశ్యకతను వివరిస్తూ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ భాగాలలో మ్యాట్ ల్యాబ్ రియల్ టైం అప్లికేషన్స్‌లో కీలకమని వివరించారు. మ్యాట్ ల్యాబ్ ప్రోగ్రామింగ్ ఉపయోగించి డిజిటల్ సిగ్నల్ ప్రాసెసింగ్, వైర్లెస్ కమ్యూనికేషన్స్, సైంటిఫిక్ ఇంజినీరింగ్ గ్రాఫిక్స్, మెడికల్ ఇమేజ్ ప్రాసెసింగ్, కాంప్లెక్స్ న్యూమరికల్ కమ్యూనికేషన్ వంటి అంశాలను సులువుగా ఛేదించి విపులీకరించవచ్చని తెలియజేశారు. ఈ వర్క్‌షాప్‌లో రెండు, మూడవ సంవత్సర అక్డమిక్ ఇంజినీరింగ్ తరగతులలో సిములేషన్, సిగ్నల్ ప్రాసెసింగ్ ప్రయోగశాలలో విద్యార్థులు నేర్చుకునే వివిధ కీవర్డ్స్, సింటాక్స్, ప్రోగ్రామింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రిసోర్స్ విద్యార్థినులను కళాశాల యజమాన్యం మెమోంటోలను బహుకరించి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇన్నైనీరింగ్ ఇన్‌ఛార్జి విభాగాధిపతి కె.చంద్రశేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

నవంబర్ 10 నుంచి ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

ప్రజాశక్తి-రాయచోటి

కడప డిఎస్ఎ స్టేడియంలో నవంబర్ 10 నుండి 15 తేదీ వరకు అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆర్మీ రిక్రూట్‌మెంట్ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ ఆఫీస్ అసిస్టెంట్/స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్ 10, ట్రేడ్స్‌మెన్, అగ్నివీర్ 8 టిహెచ్ ట్రేడ్స్‌మెన్, 10 నవంబర్ 2024 నుండి 15 నవంబర్ 2024 వరకు గుంటూరు వారు, డిఎస్ఎ స్టేడియం కడపలో రిక్రూట్మెంట్ ర్యాలీని నిర్వహించనున్నామని పేర్కొన్నారు. అగ్నివీర్ ట్రేడ్స్‌మెన్ 8వతరగతి ఉత్తీర్ణత సబ్జెక్ట్ ర్యాలీకి అడ్మిట్ కార్డులు పొందిన కర్నూలు, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, అనంతపురం, వైఎస్ఆర్ కడప, గుంటూరు, ప్రకాశం, చిత్తూరు, బాపట్ల, పల్నాడు, నంద్యాల, తిరుపతి, అన్నమయ్య, సత్యసాయి జిల్లాల అభ్యర్థులు తప్పనిసరిగా తీసుకురావాలిన్నారు. www.joinindi anarmy.nic.in అప్లోడ్ చేసిన 12 ఫిబ్రవరి 2024 నాటి ర్యాలీ నోటిఫికేషన్ల ప్రకారం ర్యాలీ సైట్‌కు సంబంధించిన అన్నిపత్రాలు రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తిగా ఆటోమేటెడ్, పెయిర్, పారదర్శకంగా ఉంటుందిన్నారు. అభ్యర్థులు ఎవరైనా ఉత్తీర్ణత సాధించడానికి లేదా నమోదు చేసుకోడానికి సహాయం చేయగలరని క్లెయిమ్స్ స్టాట్స్ , మోసగాళ్ళ నుండి జగ్రత్తగా ఉండాలని, హార్డ్‌వర్క్, ప్రిపరేషన్ మెరిట్ ప్రకారం ఎంపికను నిర్ధారిస్తుందిన్నారు. టౌట్‌లు, ఏజెంట్‌లకు ఎలాంటి పాత్ర ఉండదున్నారు. అభ్యర్థులు ఏజెంట్లు, ఎజెన్సీల ద్వారా ఆకర్షించబడవద్దని అగ్నివీర్ జనరల్ అధికారి సూచించారు.

గోడౌన్‌లో అన్ని వసతులుండాలి

- జెసి ఆదర్శ రాజేంద్రన్

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

తంబళ్లపల్లిలో నిర్మాణంలో ఉన్న మండల స్థాయి స్టాక్ గోడౌన్‌ను జెసి ఆదర్శ రాజేంద్రన్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న మండల స్థాయి స్టాక్ గోడౌన్‌లో అన్ని సౌకర్యాలు ఉండాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న మండల స్థాయి గోడౌన్‌కు ఎదురుగా ఉన్న మరో స్టాక్ గోడౌన్‌ను ఆకస్మిక తనిఖీ చేసి గోడౌన్‌కు సంబంధించిన వివిధ రిజిస్టర్‌లను పరిశీలించారు. అనంతరం గోడౌన్‌లోని నిత్యావసర వస్తువుల నాణ్యతను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ తనిఖీలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శివరాం, తంబళ్లపల్లి తహశీల్దార్ పాల్గొన్నారు.

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం ఆర్‌అండ్‌బి కార్యాలయం వద్ద డివిజన్ కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించారు. విద్యుత్ అధికారులు కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకపోతే కార్మికులంతా ఏకమై మరో మూడు రోజుల్లో కార్యక్రమం ప్రకటిస్తామని విద్యుత్ అధికారులను రవికుమార్ హెచ్చరించారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు ఇపిఎఫ్, ఇఎస్ఐ కార్మికులకు చట్టబద్ధంగా కట్టాల్సి ఉందన్నారు. 12 నెలలుగా కార్మికుల ఖాతాలో ఇపిఎఫ్ జమ చేయటం లేదన్నారు. ఇఎస్ఐ కట్టకపోవడం ద్వారా కార్మికులు, వారి కుటుంబాలు అనారోగ్యం వచ్చి చూపించుకోవాలన్నా అవకాశం ఉండి కూడా జరగటం లేదని పేర్కొన్నారు. ఈ సమస్యపై ఇప్పటికే మూడు దఫాలుగా అధికారులకు విన్నవించినా పరిష్కరించని నేపథ్యంలో ఆందోళన బాట పట్టాల్సి వస్తుందన్నారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ డివిజన్ కార్యదర్శి పి.బాలకృష్ణ మాట్లాడుతూ రైల్వేకోడూరు సబ్ డివిజన్‌లో పది నెలలుగా రెడ్డివారిపల్లి, బాలపల్లి ప్రాంతంలో సిబ్బందిని నియమించకుండా రెండు సబ్‌స్టేషన్లు ఓపెన్ చేసి పక్క సబ్‌స్టేషన్‌లో పనిచేసే కార్మికుల్ని వాడుకుంటూ పని ఒత్తిడి పెంచి భారం కల్పిస్తున్నారన్నారు. ఇలా చేయడం చట్టబద్ధం కాదని, ఇకనైనా కొత్త సిబ్బందిని నియమించుకోవాలని తెలిపారు. లేకపోతే రాజంపేట విద్యుత్ కార్యాలయం ఎదుట దశలవారి పోరాటానికి కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డివిజన్ కార్యదర్శి డి.సుధాకర్ మాట్లాడుతూ గతంలో ప్రతి ఒక్క సబ్ స్టేషన్‌లో ఒక నైట్ వాచ్‌మెన్ ఉండేవాళ్లని ప్రస్తుతం సబ్ స్టేషన్‌కు వాచ్‌మెన్ లేకపోవడం వల్ల కార్మికులు చాలా ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కార్మికుల సమస్యల పైన చొరవ తీసుకొని ప్రతి ఒక్క సబ్ స్టేషన్‌ను నైట్ వాచ్‌మెన్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. పై సమస్యపై అనేకసార్లు రాజంపేట ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌కు ఫిర్యాదు చేసినా సమస్య కొలిక్కి రానటువంటి నేపథ్యంలో సమస్యలపైన, తక్షణమే అధికారులు స్పందించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. లేనియెడల మరో మూడు రోజుల్లో కార్యచరణ ప్రకటించడం జరుగుతుందని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ట్రేడ్ ఎలక్ట్రిసిటీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ డివిజన్ కోశాధికారి జి.చంద్రారెడ్డి, కమిటీ సభ్యులు హేమకుమార్ రాజు, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరాజు, వేణుగోపాల్, ఉమామహేశ్వర్, శ్రీనివాసులు, సతీష్ కుమార్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రవికుమార్

పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం

- ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు

పోలీసు కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

విధినిర్వహణలో వివిధ కారణాలతో మృతి చెందడం బాధాకరమని, వారి కుటుంబ సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎస్‌పి వి.విద్యాసాగర్ నాయుడు అన్నారు. శుక్రవారం విధినిర్వహణలో మరణించిన పోలీసు కుటుంబ సభ్యులతో పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తూ ఉంటుందన్నారు. ప్రభుత్వం పరంగా అందాల్సిన సౌకర్యాల గురించి వెంటనే చర్యలు తీసుకుంటామని మృతి చెందిన పోలీస్ కుటుంబాల సమస్యలను తెలుసుకునేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశామని వారి కుటుంబ యోగక్షేమాలు ఆయన అడిగి తెలుసుకున్నారు. ఇబ్బందులు ఎదుర్కొంటున్న అమరవీరుల పోలీసు కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చి విన్నవించవచ్చని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో అమరవీరులైన పోలీస్ సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. విధి నిర్వహణలో చేసిన త్యాగాలు, సేవలు పోలీస్ శాఖకు ఉన్నత స్థానంలో నిలిపాయని వారి వ్యక్తిగత సమస్యలైనా ఇతర సమస్యలపై ప్రత్యేక దృష్టిసారిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎఆర్ డిఎస్‌పి బి.చిన్నికృష్ణ, ఎఒ బి.కృష్ణుడు, ఆర్‌ఐలు వి.జె.రామకృష్ణ, ఎంటిఒ ఎం.పెద్దయ్య, డిపిఒ ఎటు క్లర్క్ సునీల్, మరణించిన పోలీసు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని ఎస్‌పి వి.విద్యాసాగర్ నాయుడు అన్నారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవియన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు ఉంటే నేరుగా సంప్రదించాలని పేర్కొన్నారు. పోలీసు, హోంగార్డ్స్, ఇతర సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతానని పేర్కొన్నారు. జిల్లాలో వివిధ పోలీసుస్టేషన్లు, ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు, హోంగార్డ్స్, సిబ్బంది, వ్యక్తిగత, స్పౌస్, చిల్డ్రన్స్, మెడికల్ సమస్యల గురించి స్వయంగా ఎస్‌పికి విన్నవించుకున్నారు. సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు భరోసా కల్పించారు. సిబ్బందికి యొక్క ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులను ఆదేశించారు.

వ్యాధి రహిత సమాజానికి సిబ్బంది కృషి చేయాలి

- డిఎంహెచ్‌ఒ డాక్టర్ కొండయ్య

ప్రజాశక్తి-పీలేరు

వ్యాధి రహిత సమాజానికి సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండయ్య తెలిపారు. శుక్రవారం తలుపుల పిహెచ్‌సి ప్రధాన వైద్యాధికారి రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పీలేరు అర్‌టిసి నల్లగుట్టలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం, సబ్ యూనిట్ అధికారి విద్యాసాగర్ ఆధ్వర్యంలో చేపట్టిన దోమలు, లార్వా నివారిణి మందుల పిచ్చికారి కార్యక్రమాలను డాక్టర్ కొండయ్య తనిఖీ చేసి మరికొన్ని మెరుగైన సూచనలిచ్చారు. ప్రస్తుత ప్రతికూల వాతావరణ మార్పుల దృష్ట్యా ముందస్తు నివారాణా చర్యల్లో భాగంగా దోమల నియంత్రణ, సురక్షిత నీరు, తాజా ఆహారం, తరచూ చేతుల శుభ్రత, పరిసరాలు, వ్యక్తిగత శుభ్రత ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించారు. ముఖ్యంగా అంటు వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా వ్యాధి సోకిన వెంటనే తక్షణం ఉచిత వైద్య సలహా, సూచన, చికిత్సలు పొందాలని సూచించారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ, తక్షణం ఆరోగ్య సమస్యల పట్ల స్పదించి నివారణ చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. వైద్య శిబిరంలో 32 మంది వ్యాధులకు చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రమేష్‌రెడ్డి, విద్యాసాగర్, హెచ్‌ఇ కొండయ్య, పర్యవేక్షకులు శ్రీనివాసులు, కుసుమ, ఎఎన్ఎంలు విజయకుమారి, ధనమ్మ, సిహెచ్‌ఒ అయేషా, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

దోమల మందు పిచికారిని పరిశీలిస్తున్న కొండయ్య

టెట్ పరీక్షకు 1367 మంది హాజరు

ప్రజాశక్తి-కడప అర్బన్

జిల్లాలో నిర్వహిస్తున్న టెట్ పరీక్షకు శుక్రవారం 1367 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 1589 మంది పరీక్షకు హాజరు కావలసి ఉండగా 1367 మంది హాజరయ్యారు. 222 మంది గైర్హాజరయ్యారు. పరీక్షలు ప్రశాంతంగా కోనసాగుతూన్నాయని కడప జిల్లా డిఇఒ అనురాధ తెలిపారు.

రైతుబజార్‌లో ఎడి తనిఖీ

ప్రజాశక్తి-మదనపల్లె

స్థానిక రైతు బజారును శుక్రవారం మార్కెటింగ్ ఎడి త్యాగరాజులు సందర్శించారు. అక్కడ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గ పరిధిలోగల రైతులు వారు పండించే పంటలను నేరుగా ఎటువంటి రుసుం లేకుండా తెచ్చి అమ్ముకొనుటకు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. దరఖాస్తుకు పాస్పోర్ట్ సైజ్ ఫొటో ఆధార్ జిరాక్స్ భూమి 1బి జతపరిచి మీ గ్రామంలో ఉండే రైతు సేవ కేంద్రాలలో గాని లేదా నేరుగా రైతు బజారు మదనపల్లిలో గాని ఇవ్వాలని పేర్కొన్నారు. ఆయన వెంట హార్టికల్చర్ ఆఫీసర్ ఈశ్వర్ ప్రసాద్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రైతుబజారును పరిశీలిస్తున్న ఎడి త్యాగరాజులు

సర్వీసు రోడ్డు కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారుల బృందం

రోడ్డు నిర్మాణానికి స్థల పరిశీలన

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు పట్టణం, మదనపల్లి మార్గంలో ఆర్‌ఒబి నిర్మాణంలో భాగంగా అవసరమైన సర్వీస్ రోడ్డు నిర్మాణం కోసం స్థల పరిశీలన చేసినట్లు ఎన్‌హెచ్ జెఇ ధనలక్ష్మి తెలిపారు. స్థానిక రైల్వే గేట్ వద్ద ఆర్‌ఒబి నిర్మాణం కోసం మరొక పిల్లర్ నిర్మించాల్సి ఉంది. ఈ సందర్భం ఆమె మాట్లాడుతూ వాహనాల రాకపోకలకు సౌకర్యంగా సర్వీసు రోడ్డు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ఇప్పటికే ఆర్‌ఒబి వంతెన నిర్మాణంలో భాగంగా ఇరువైపులా వాహనాల రాకపోకల కోసం తాత్కాలిక సర్వీసు రోడ్డును ఏర్పాటు చేయడం జరిగిందని, గేటు సమీపంలో మరొక పిల్లర్ తో పాటు, వంతెన నిర్మాణం పనులు కూడా చేపట్టాల్సి ఉండటంతో వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలుగకుండా గేటు వద్ద సర్వీసు రోడ్డు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇందు కోసం రైల్వే స్థలంతో పాటు ప్రయివేటు స్థలంలోని పక్కా భవనాలను తొలగించాల్సి ఉంది. మళ్లీ తమ పక్కా భవనాలు తొలగిస్తే తాము చాలా నష్టపోతామని భవన యజమానులు ఆందోళన చెందుతున్నారు. కార్యక్రమంలో పీలేరు రెవెన్యూ సర్వేయర్ అరుణ, విఆర్‌ఓ శిల్ప, ఇతర సిబ్బంది తోపాటు గుత్తేదారుల సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలపై ట్రూ అప్ ఛార్జీలు మోపొద్దు

- పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ తులసిరెడ్డి

ప్రజాశక్తి-వేంపల్లె

మాట్లాడుతున్న తులసిరెడ్డి

టిడిపి కూటమి అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచం, ఇంకా తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట లకు చేతలకు పొంతన లేకపోవ డంతో పాటు వినియోగ దారులను మోసం చేశారని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లెలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించే జిఒ 22ను రద్దు చేస్తామని ఎన్నికల సందర్భంగా టిడిపి కూటమి హామీ ఇచ్చిందని కాని అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు దాటినా జిఒ 22ను రద్దు చేయలేదని విమర్శించారు. ట్రూ అప్ ఛార్జీల పేరుతో 2022-23కు రూ.8,114 కోట్లు, 2023-24కు రూ.11,826 కోట్లు అదనపు భారం విద్యుత్ వినియోగదారుల మీద వేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైనట్లు చెప్పారు. అధికారంలోకి వస్తే 20 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఎన్నికల హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. నాలుగు నెలలు దాటినా 20 ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదని తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ పోస్టు నాలుగు నెలలుగా ఖాళీగా ఉందని అందువల్ల ఉద్యోగాల నోటిఫికేషన్లు, షెడ్యూల్ విడుదల కావడం లేదని పేర్కొన్నారు. వాయిదా పడ్డ గ్రూప్ 1, 2 పరీక్షల నోటిఫికేషన్లు రాలేదన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ లేక పోవడంతో 21 రకాల పరీక్షలు పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. లక్షలాది మంది నిరుద్యోగ యువత వేల రూపాయలు ఖర్చు పెట్టి శిక్షణ తీసుకుంటూ నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. రాయలసీమను రత్నాల సీమ చేస్తానని చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదమని చెప్పారు. 2023 డిసెంబర్ 4న కేంద్ర ప్రభుత్వం కడప జిల్లాలోని కొప్పర్తి పారిశ్రామిక వాడకు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సాంకేతిక శిక్షణా కేంద్రాన్ని మంజూరు చేయగా చంద్రబాబు ప్రభుత్వం 2024 సెప్టెంబర్ 24న జిఒ 56 ద్వారా అమరావతికి తరలించడం దుర్మార్గమైన చర్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రూ అప్ ఛార్జీల భారం విద్యుత్ వినియోగదారుల మీద మోపవద్దని డిమాండ్ చేశారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించే జిఒ 22ను రద్దు చేయాలని కోరారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ పోస్టును వెంటనే భర్తీ చేసి నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిఒ 56ను రద్దు చేసి ఎంఎస్ఎంఇ సాంకేతిక శిక్షణా కేంద్రాన్ని కడప జిల్లాలోని కొప్పర్తి పారిశ్రామిక వాడలోనే కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు.

మాట్లాడుతున్న వాల్మీకి సంఘం నేతలు

వాల్మీకి జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రామాయణం సృష్టికర్త శ్రీవాల్మీకి మహర్షి జయంతి రోజును ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని ఆ సంఘం నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నల్లబోతుల సుదర్శన్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్తరాశి హరికృష్ణ మాట్లాడుతూ మదనపల్లెలో వాల్మీకులు ఏకతాటిపైకి రావడం హర్షనీయమన్నారు. ఇదే ఐకమత్యంతో మలి దశ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే వాల్మికి జయంతి నాటికి వాల్మీకులను ఎస్టీలో చేర్చే ప్రక్రియను పూర్తి చేసేవిధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే పోరాటాలకు సన్నద్ధం కావాలన్నారు. వాల్మీకి సంఘం నేతలు, వాల్మీకి కులస్తులు, ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో వాల్మీకి జయంతిని ప్రభుత్వమే ఘనంగా నిర్వహించాలన్నారు. ముఖ్యంగా వాల్మీకుల ఎస్టీ సాధన పునరుద్ధరించడంతో పాటు, డిమాండ్ల సాధనకు ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బి.కృష్ణమూర్తి, శ్రీనివాసులు, ఎస్.కృష్ణమూర్తి, రామకృష్ణ, మల్లప్ప, గోపి, సుస్మిత్ పాల్గొన్నారు.

ఉర్దూ పీజీ కోర్సులకు స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి-కడప అర్బన్

కర్నూలు నగరంలోని డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీలో 2024-25 విద్యా సంవత్సరానికి పీజీ కోర్సుల్లో కన్వీనర్ కోటా కింద పరిమిత సంఖ్యలో మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్స్ కింద దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.లోకనాథ ఒక ప్రకటనలో తెలిపారు. యూనివర్సిటీలో 2024-25 విద్యా సంవత్సరానికి పీజీ కోర్సుల్లో ఎంఎ ఇంగ్లీష్, ఎంఎ ఎకనామిక్స్, ఎంఎ ఉర్దూ, ఎంఎస్‌సి కంప్యూటర్ సైన్స్, ఎంఎస్‌సి బాటని, ఎంఎస్‌సి జువాలాజీ, ఎంఎస్‌సి ఇండస్ట్రియల్ కెమిస్ట్రీలో విద్యార్థులను స్పాట్ అడ్మిషన్స్ కింద చేర్చుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ నెల 24 వ తేదీ లోపు విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ కార్యాలయంలో హాజరై ప్రభుత్వ నిబంధనల ప్రకారం అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు. బాలికలకు యూనివర్సిటీలో హాస్టల్ వసతిని కల్పిస్తున్నామని, బాలురకు నగరంలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ళలో వసతి సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కర్నూలు నగరంలోని నలుమూలల నుంచి వచ్చే విద్యార్థులకు యూనివర్సిటీ బస్సు సౌకర్యం ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 8341511632, 9959758609 నంబర్లు సంప్రదించాలని పేర్కొన్నారు.

వాహనాలకు నంబర్ ప్లేట్ లేకపోతే చర్యలు : సిఐ

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు రాయచోటి ట్రాఫిక్ సిఐ విశ్వనాథరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వాహనాలకు నెంబర్ ప్లేట్లు ఉండడం వల్ల ప్రమాదాలు, దొంగతనాలు జరిగినప్పుడు నిఘానేత్రం ఆధారంగా గుర్తించేందుకు అవకాశం ఉంటుందని పేరొకన్నారు. ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో కొనసాగిన డ్రైవ్‌లో అనేక వాహనాలను తనిఖీ చేశారు. వాహనాలపై పెండింగ్ ఉన్న చలాన్లను తప్పకుండా క్లియర్ చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ వాహనానికి నెంబర్ ప్లేట్ కచ్చితంగా కలిగి ఉండాలని, లేని పరిస్థితుల్లో వాహన యజమానులకే ఇబ్బంది ఏర్పడుతుందన్నారు. నేరాలకు పాల్పడే వారు మాత్రమే ఎక్కువగా నెంబర్ ప్లేట్లు లేకుండా సంచరిస్తున్నారన్నారు. ఇటువంటి పరిస్థితులను తెచ్చుకోవద్దని వాహనదారులకు సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎఎస్ఐ జోసెఫ్, కానిస్టేబుల్ చంద్రశేఖర్, మనోహర్, ఖదీర్ పాల్గొన్నారు.

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న సిఐ

అంగన్వాడీ కేంద్రం నూతన భవనానికి భూమిపూజ చేస్తున్న సాయివికాస్‌రెడ్డి

అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-పుల్లంపేట

ఓబులవారిపల్లి మండల పరిధిలోని ముక్కావారిపల్లి పంచాయతీ సి.ఎం.బలిజపల్లిలో రూ.10లక్షల వ్యయంతో నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి టిడిపి యువ నాయకుడు ముక్కా సాయివికాస్‌రెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ భవన నిర్మాణం కోసం గ్రామ ప్రజలు టిడిపి ఇన్‌ఛార్జి రూపానందరెడ్డి దృష్టికి తీసు వచ్చారని తెలి పారు. ఆయన వెంటనే స్పందించి భవన నిర్మాణానికి కృషి చేశారని తెలిపారు. ప్రతి గ్రామంలో గుడి, బడి, సిమెంట్ రోడ్లు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ తదితర అంశాల మీద ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఈ గ్రామంలో అంగన్వాడీ భవనం ఆగిపోయిందని తెలిపారు. కార్యక్రమంలో అంగ న్వాడీ సిబ్బంది, గ్రామ ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ కిషోర్‌కుమార్‌రెడ్డి

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-కలకడ

సీజనల్ వ్యాధులపై గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహి స్తున్నట్లు ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎం.వి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మండలం పరిధిలోని ముడియంవారిపల్లెలో ప్రజలకు వర్షాకాలం వచ్చే సీజనల్ వ్యాధులు, డెంగీ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధుల గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ముఖ్యంగా వాతావరణం లో మా ర్పుల వల్ల విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రతీ శుక్రవారం డ్రై డే పాటించాలని సూచించారు. కిటికీలకు మెష్ కొట్టించుకోవడం, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, తాగునీటిని వేడి చేసి కాచి చల్లార్చి తాగడం వంటి జాగ్రత్తలు పాటించాలని అన్నారు.గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు రక్తహీనత కు గురికాకుండా ఐరెన్ ఎక్కువగా ఉన్న ఆహారం బెల్లం చెక్కిలు, గొంగూరు పప్పు, బీట్‌రూట్, బెల్లంతో చేసిన పిండి వంటలు, దానిమ్మ పండ్లు, మునగ ఆకు, పాలకూరు, పాలు, కోడిగుడ్లు, రాగి జావా,మొలకెత్తు ధాన్యాలు తినాలని సూచించారు. కార్య క్రమంలో ఎంపిహెచ్ఇఒ జి.జయరామయ్య, ఆరోగ్య పర్యవేక్షకులు వెంకటే శ్వరరావు, ఆరోగ్య కార్యకర్త జె.భాగ్యమ్మ ,ఆశాకార్యకర్త షేక్ గౌసియాబీ పాల్గొన్నారు.

ఇ-పంట జాబితాను సరిచూసుకోండి

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

మాట్లాడుతున్న ఎఒ మురళిమోహన్

రైతులు ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంట వివరాలను ఇ-పంట లో నమోదు చేసిన జాబితాను విడుదల చేయడం జరిగిందని, రైతులు జాబితాను సరిచూసుకోవాలని మండల వ్యవ సాయ అధికారి మురళి మోహన్ తెలిపారు. శుక్రవారం మండలం లోని 12 రైతు సేవా కేంద్రాల పరి ధిలో రైతులు సాగు చేసిన పంటల పూర్తి వివరాలను గ్రామ వ్యవసాయ సహాయకులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఇ-పంట యాప్‌లో నమోదు చేసినట్లు తెలి పారు. ప్రతి రైతు సేవ కేంద్రం పరిధిలోను ఇ-పంట నమోదు సామాజిక తనిఖీ గ్రామ సభలను ఏర్పాటు చేసి రైతులకు జాబితాలోని వివరాలను చదివి వినిపించినట్లు పేర్కొన్నారు. దీనిలో ఏదైనా వ్యత్యాసాలు ఉంటే రైతులు వ్యవసాయ సహాయకులను సంప్రదించి సరి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు అందించే పథకాలు ఇ-పంట నమోదు జాబితాపై ఆధారపడి ఉంటాయని, రైతులు రైతు సేవా కేంద్రంలో ప్రదర్శించిన జాబితాను సరిచూ సుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎఇఒ లక్ష్మీ ప్రసన్న, వ్యవసాయ సహాయకులు శ్రీకాంత్, కుమార్‌నాయక్, జబీర్, మంజుల, కృష్ణవేణి పాల్గొన్నారు.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) PILER
S.O.P.No. 3 of 2024

1. Varanasi Vasanth Kumar Reddy, S/o Late V. Bhaskar Reddy, aged about 59 years, residing at Regallu Village & Post, Piler Mandal, Annamayya District. Aadhaar No. 7341 7266 3743, Mobile No. 93467 59378.
2. V. Srikanth Reddy, S/o Late V. Bhaskar Reddy, aged about 62 years, residing at D.No. 2-29/1, Nagi Reddy Colony, Piler, Annamayya District. Aadhaar No. 4196 3363 5822, Mobile No.
3. Minanreddy Jalaja also known as Jalaja Reddy, W/o Minamreddy Sreedhar Reddy, aged about 56 years, Plot No. 402, 4th Floor, Sathvik Residency, Vidyanagar Colony, Tirupathi. Aadhaar No. 4801 9985 3490, Mobile No. 9959763906.
4. Radhika Varanasi Nagirimadudu also known as Radhika Reddy w/o Krishnamohan Reddy Nagiri madugu, aged about 60 years, Previously resident of Regallu Village, Post, Piler Mandal, Annamayya District, currently residing at 22856 Watson Heights Cir, Ashburn, VA 20148, Phone number 571-246-3177, United States Passport number 552325147 represented by her Special Power of Attorney 1st Petitioner V. Vasanth Kumar Reddy.

...Petitioners

Vs

1. State Bank of India, Cross Roads Branch, (Code 1491) Piler represented by its Branch Manager.

...Respondent

జనరల్ నోటీసు

పిటిషనర్ల పెదనాన్న గారైన వారణాసి వేణుగోపాల్ రెడ్డి గారు వారి యొక్క జీవిత కాలములో, క్రింద కనిన షెడ్యూలు దాఖలా రొక్కము మరియు ఇతర స్థిరాస్తులు రిజిస్టరు వీలు నామా ద్వారా పిటిషనర్ల పరం వ్రాసి వుండి, సదరు వారణాసి వేణుగోపాల్ రెడ్డి గారు తేది: 11-5-1991 మర ణించినారు. కాగా సదరు వీలునామా ద్వారా సంక్రమించిన క్రింది షెడ్యూలు దాఖలా రొక్కమును పై కనిన Respondent/ప్రతివాది బ్యాంకు నుండి తీసుకొనుటకు పై కనిన S.O.P.No. 03 of 2024 ను పై కోర్టు నందు పిటిషనర్ల పరం వారసత్వ సర్టిఫికేట్ మంజూరు చేయమని పై కోర్టునందు కోరి దాఖలు చేసి ఉన్నారు. ఈ విషయమై ఎవరికైనను ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో, తేది: 19-11-2024 ఉదయం గం. 10.30 నిమిషములకు పై కోర్టు ఎదుట హాజరై వారి యొక్క అభ్యంతరములు తెలుపవలెను. అట్లు లేని యెడల సదరు షెడ్యూలు దాఖలా రొక్కమునకు సంబంధించి పిటిషనర్లకు వారసత్వ సర్టిఫికేట్ మంజూరు చేయబడును అని యావన్మందికి తెలియ పరచడమైనది.

SCHEDULE

To withdraw the fixed deposit bonds amounts dated 27-01-2023 under A/c Nos. 11026094943 for Rs.4,37,170/-, 11026094932 for Rs.4,14,914/-, 11026094965 for Rs.2,87,550/-, 11026094492 for Rs.2,78,750/-, 11026094954 for Rs.5,54,146/- with accrued interest thereon lying with State Bank of India, Piler Branch (Code No. 1491) Cross Road, Piler Village, Post & Mandal, Annamayya District

//By Order of the Court//
P.V. RAMANA REDDY
Advocate,
PILER.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి : డిఇఒ

ప్రజాశక్తి- కలకడ

వచ్చే పది, ఇంటర్ పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఇప్పటి నుంచే విద్యార్థులను సన్నద్ధం చేయాలని డిఇఒ శివప్రకాష్‌రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. మండల కేంద్రంలోని కలకడ ఆదర్శ పాఠశాలను శుక్రవారం డిఇఒ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులకు పరిశీలించి విద్యార్థులు బాగా చదవి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి విద్యార్థులు నూరు శాతం పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎన్ఎం ఎంఎస్ గతంలో వచ్చిన ఉత్తీర్ణత కంటే మరింత మెరుగ్గా కృషి చేసి ఎక్కువ విద్యార్థులు ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని తెలిపారు. విద్యార్థుల అపార్ ఐడీలను త్వరగా పూర్తిచేయాలని పది, ఇంటర్‌లో వందశాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని పేర్కొన్నారు. పిఎంశ్రీ కింద వచ్చిన నిధులతో పాఠశాల క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయాలన్నారు. విద్యార్థులు క్రీడల్లోనూ రాణించేలా ప్రోత్సహించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలని తెలిపారు. పాఠశాల కమిటీ చైర్మన్ కోట రమేష్ నాయుడు ప్రతిరోజూ విద్యార్థుల కు 20

విద్యార్థులతో మాట్లాడుతున్న డిఇఒ శివప్రకాష్‌రెడ్డి

లీటర్లు పెరుగు అందిస్తుండడంతో ఆయనను అభినందించారు. పాఠశాల హాస్టల్ నిర్మాణం మధ్యలో ఆగిపోయినందున దాన్ని పూర్తి చేయ డానికిపై ఉన్నతాధికారులతో చర్చించి పూర్తి చేయడానికి కృషి చేస్తానని తెలి పారు. కార్యక్రమంలో ఎంఇఒలు మునీంద్ర నాయక్,రామచంద్రారెడ్డి, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ పెద్దివిటి చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

పారిశుధ్య పనులను పరిలీస్తున్న సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల కేంద్రమైన పుల్లంపేట పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్థానిక సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి పంచాయతీ కార్యదర్శి పెంచలయ్య పేర్కొన్నారు. శుక్రవారం పుల్లంపేటలో రోడ్లు, డ్రెయినేజీ కాలువలను పారిశుధ్య కార్మికులచేత శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణతో పాటు చెత్తను తొలగించడం, వీధులలో బ్లీచింగ్ పౌడర్, సున్నం చల్లించడం, కాలువల్లో పేరుకపోయిన మురుగునీటి తొలగింపజేసినట్లు చెప్పారు.మురు గునీరు నిల్వ ఉండే దోమలు వృద్ధి చెంది ప్రజలకు విష జ్వరాలు కలిగి స్తాయని అన్నారు. తొలగించిన చెత్తను, వ్యర్థాలను పంచాయతీ చెత్త వ్యాన్ ద్వారా ఊరి బయటకు తీసుకొని వేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించ గలుగుతారని అన్నారు. ఇంటి ముందు మురుగు, నీటి నిల్వలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. పల్లెలో అన్ని రంగాలలో అభివృద్ధి చెం దాలని అలాగే పచ్చదనం పరిశుభ్రత పై అవగాహన పెంచుకోవాలని సూచిం చారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని నాటిన మొక్కలను సం౦క్షించు కోవాలని తెలి పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇఒ పిఆర్‌డి పెంచ లయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ అనిల్‌కుమార్ రెడ్డి, ఆనంద్ సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతో అంటు వ్యాధులు దూరం : ఇఒ

కలికిరి : పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే అంటూ వ్యాధులకు దూరంగా ఉంటాయని కలికిరి మేజర్ పంచాయతీ ఇఒ అశోక్ పేర్కొన్నారు. శుక్రవారం కలికిరి పంచాయతీ పరిధిలోని పంచాయతీ సిబ్బంది ద్వారా మురుగునీటి కాలువలను శుభ్రం చేసి, పిచ్చి మొక్కలను తొలగింపజేసి, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయించారు. అనంతరం తాగునీటి ట్యాంకును క్లోరినేషన్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న తరుణంలో మంచినీటిని వేడి చేసుకుని చల్లార్చి వడపోసుకొని తాగాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు ప్రబలకుండా ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య నిబంధన పాటించాలని తెలిపారు.

మురుగునీటి కాలువలను శుభ్రం చేయిస్తున్న ఇఒ అశోక్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మహిళా రైతులను సన్మానిస్తున్న భానుజా

ప్రజాశక్తి-గాలివీడు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని గాలివీడు సర్పంచ్ మిట్టపల్లి లక్ష్మీదేవి పేర్కొన్నారు. శుక్రవారం స్త్రీశక్తి భవన్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళా రైతుల దినోత్సవ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళ అన్ని రంగాల్లో రాణించాలని మహిళా రైతులు వ్యవసాయంలో మెలకువలు తెలుసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయంలో భాగస్వాములై పండించిన పంట మీరు తింటూ మీ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పక్కవారి ఆరోగ్యాలను కూడా కాపాడాలని పేర్కొన్నారు. రీడ్స్ సంస్థ అధ్యక్షురాలు భానుజా మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో ప్రతి మహిళా చేరి వారి ఆర్థిక, సామాజిక పరమైన మార్పులు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా ఐదు రకాల మొక్కలు ఇస్తామని వాటి వల్ల ఆరు నెలల నుండి ఆదాయం పొందవచ్చని కోరారు. ఎపిఎం రెడ్డయ్య మాట్లాడుతూ 18 సంవత్సరాలు లోపు పిల్లలకు వివాహాలు చేయడం వల్ల చాలా ఆరోగ్య సమస్యలు వస్తాయని, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని అన్నారు. కార్యక్రమంలో మండల రీడ్స్ సంస్థ అధ్యక్షులు శ్రీనివాసులు కో-ఆర్డినేటర్, రవీంద్ర, స్వాతి , భారతి, వెంకటయ్య, కో-ఆర్డినేటర్ ఎల్లప్ప, రమణ, వెలుగు సిబ్బంది శ్రీనివాసులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కూటమి నాయకులు

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి-పుల్లంపేట

నియోజకర్గ అభివృద్ధే తమ ధ్యేమని టిడిపి యువనాయకుడు ముక్కా సాయివికాస్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని రామసముద్రం, కొట్టాలపల్లి గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.28.75 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు ఎంపిడిఒతో కలిసి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షోభంలో కొరుకుపోయిన రాష్ట్రానికి పూర్వ వైభవం తీసుకురావడానికి అధికారులు నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో వెనుకబడిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎపిఒ శ్రీనివాసులు, రెడ్డి పల్లె సర్పంచ్ ఎల్లయ్య, జనసేన మండల నాయకుడు పసుపులేటి వెంకటరమణ, టిడిపిమండల అధ్యక్షుడు ఆర్ సుధాకర్ నాయుడు, ఉపాధ్యక్షుడు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, రొంపిచర్ల మురళి, గుత్తి చలపతి, కూటమి నాయకులు , కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో 'గణిత తేజం'

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

శ్రీహాసిని

జాతీయస్థాయిలో గణితం విభాగంలో జరిగిన ప్రతిభా పరీక్షల్లో రెడ్డివారిపల్లె ఆదర్శ పాఠశాల పదవ తరగతి విద్యార్థిని బి.శ్రీహాసిని ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి గణిత తేజంగా నిలి చిందని పాఠశాల ప్రిన్సిపల్ కె.సత్యనారాయణ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి చదు వుతున్న బి.శ్రీహాసిని ఇటీవల జరిగిన ఎజి ఎంఎన్‌సి-2024 జాతీయ ఆన్ లైన్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి ఎంపికైందని అన్నారు. త్వరలో బెంగ ళూరులో మూడు నెలల పాటు జరిగే జాతీయస్థాయి గణితం ఆన్‌లైన్ శిక్షణ తరగతులలో పాల్గొనటానికి మదనపల్లె నుంచి ఎంపికైన ఏకైక విద్యార్థిని అని అన్నారు. ఆదర్శ పాఠశాల విద్యార్థి మంచి ఘనత సాధించడం హర్షణీయమని అన్నారు. భవిష్యత్తులో మరిన్నీ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. గణితంలో ఉత్తమ ప్రతిభ చూపిన శ్రీహాసిని ఉపాధ్యా యులు, విద్యా ర్థులు అభినందించారు.

మైనార్టీల అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి-రాయచోటి

రాయచోటి నియోజకవర్గంలో మైనార్టీల అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి శుక్రవారం విజయవాడలో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూఖ్‌ను కోరారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా రాయచోటి ప్రాంతంలో ఎక్కువ మంది మైనార్టీ సోదరులు ఉన్నారని అన్నారు. వారి సంక్షేమం కోసం విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరినట్లు తెలి పారు. మైనార్టీ సంక్షేమమే తమ ధ్యేయమన్నారు.

మహారాజశ్రీ పీలేరు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.No. 61 of 2020
O.S.No. 44 of 2014

N. రాజశేఖర్ నాయుడు. ...పిటిషనర్/వాది

Vs

S. ఖైతుంబీ వగైరాలు. ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

రెస్పాండెంట్స్ / 6 నుండి 9 ప్రతివాదులకు నోటీసు:

రెస్పాండెంట్స్ / ప్రతి వాదులు 6 to 9:
6. S. ఫైరోజ్, S/o లేట్ ఖైరున్ సాబ్,
7. S. జాఫర్ అలీ, S/o లేట్ ఖైరున్ సాబ్,
8. S. షాహీన, D/o లేట్ ఖైరున్ సాబ్, W/o జాఫర్ బాషా, నివాసం సదుం రోడ్డు, కల్లూరు గ్రామం & పోస్ట్, పులిచెర్ల మండలం, చిత్తూరు జిల్లా,
9. S. పర్వీన్, D/o లేట్ ఖైరున్ సాబ్,
6, 7 & 9 ల నివాసం గుర్రంకొండ రోడ్డు, కలకడ గ్రామం, పోస్ట్ & మండలం, అన్నమయ్య జిల్లా.

పై పిటిషనర్ దాఖలు చేసిన పై పిటిషన్ నందు మీ హాజరు నిమిత్తమై పై కేసును 07-11-2024 వ తేదీన వాయిదా వేసిఉన్నారు, కావున మీరు నేరుగా కాని లేదా న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో 07-11-2024 తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరై మీ వాదనలను తెలుపుకొనవలెను లేని యెడల మీ పరోక్షమున తీర్పు ఇవ్వబడునని తెలియచేయడమైనది.

//By Order of the Court//
M. భవాని శంకర, M.A, B.L.,
న్యాయవాది, పీలేరు.

నట్టల వ్యాధి నివారణకు చర్యలు

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలోని 12 పంచాయతీల్లో గొర్రెలు, మేకలకు శుక్రవారం నట్టల వ్యాధి నివారణ మందులు వేయడం జరిగిం దని పశు వైద్యాధికారి నాగరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం, శీతాకాలం వర్షా కాలంలో గొర్రెలు, మేకలు, గేదెలలో సీజనల్ గా వచ్చే వ్యాధులు గుర్తించి ఉచితంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా 6, 447 గొర్రెలకు, 1528 మేకలకు, పశువులకు నట్టల నివారణ మందు పంపిణీ చేసి వేసినట్లు ఆయన తెలి పారు. పంచాయతీ పరిధిలో ఉన్న వెటర్నరీ అసిస్టెంట్లు రైతుల వద్దకు వెళ్లి వాళ్లకున్న పశువులకు నట్టల నివారణ మందు వేయ డం జరిగిందన్నారు. కార్యక్రమంలో పశువుల పోషకులు, వెటర్నరీ అసిస్టెంట్లు పాల్గొన్నారు

కల్తీ పెట్రోల్‌పై చర్యలు చేపట్టండి

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

స్థానిక పట్టణంలోని అయ్యప్ప స్వామి గుడి ప్రక్కన ఉన్న నయారా పెట్రోల్ బంకులో పెట్రోలులో నీరు కలిపి వ్యాపారం చేస్తున్నారని సిపిఐ నాయకులు పండుగోలమణి బృందం తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పెట్రోల్ ద్వారా వాహనాలు పూర్తిస్థాయిలో దెబ్బతిని పోతున్నాయని ఈ బంకు యజమానిపై కేసు నమోదు చేసి షాపును సీజ్ చేయాలని పేర్కొన్నారు. కల్తీ పెట్రోలుతో ద్విచక్ర వాహనాలు మరమ్మతులకు గురయ్యాయని కొంతమంది ద్విచక్ర వాహనదారులు ఫిర్యాదు చేశారని అన్నారు. కల్తీ పెట్రోల్ వ్యాపారాన్ని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజశేఖర్ వాహన దారులు కార్మిక సంఘం బిఎంకె నాయకులు రమణయ్య వెంకటేశు, నర్సింహులు,సుబ్బరాజు, గంగయ్య, సుబ్బారాయుడు, పెంచలయ్య పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-వీరబల్లి

కూటమి ప్రభుత్వం సహకారంతో మండలంలోని మట్లి గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని సర్పంచ్ నాగార్జునచారి తెలిపారు. అసాధివాండ్లపల్లిలో పంచాయతీ నిధులతో ఇటీవలే వేసిన తాగునీటి బోరుకు గ్రామ స్తులతో కలిసి మోటారు, పైపులు ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు నీటి సమస్యను పరిష్కరించారు. తాగునీటి సమస్యను పరిష్క రించిన సర్పంచ్ నాగార్జునచారిని గ్రామ ప్రజలు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని అన్నారు. గ్రామంలో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తానని, ప్రజల సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని చెప్పారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ ఆర్ లోకేష్, ఆసాదిపల్లి వెంకటేష్, గంగయ్య, కనితి వెంకటరమణ పాల్గొన్నారు.

తాగునీటి మోటర్‌ను ఏర్పాటు చేయిస్తున్న సర్పంచ్ నాగార్జునచారి

గ్రామాల అభివృద్ధికి పాటుపడదాం : ఎంపిడిఒ

ప్రజాశక్తి- పుల్లంపేట

గ్రామాల అభివృద్ధికి కలసికట్టుగా పని చేద్దామని ఎంపిడిఒ జయశ్రీ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం ఉప సర్పంచ్‌లు, వార్డు నెంబర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ దేశానికి రాజ్యాంగాన్ని ఎలా అనుసరిస్తామో.. గ్రామాల్లో కూడా వార్డు సభ్యులు చేసిన తీర్మానాలను గౌరవించాలని తెలిపారు. గ్రామంలో పలానా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలి అంటే గ్రామసభ నిర్వహించి గ్రామ సభలో తీర్మానం చేసి వెంటనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి, పరిపాలన నిర్వహణలో సర్పంచ్‌కు మాత్రమే కాకుండా వార్డు నెంబర్లకు కూడా అధికారం ఉంటుందన్నారు. ప్రతి నెల కూడా పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నేతృత్వంలో వార్డ్ నెంబర్లతో కలిసి గ్రామసభ నిర్వహించాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ, తాగునీరు, వీధి దీపాలు, విద్యుత్ బకాయిల చెల్లింపు తదితర ఆర్థిక వ్యవహారాలపై చర్చించే అధికారం ఉంటుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమం పథకాల అమలుపై కూడా చర్చించే అధికారం ఉంటుందన్నారు. నిర్బంధ విద్య, ఆస్తుల పరిరక్షణ, పంచాయితీకి ఆదాయం సమకూర్చే వనరులపై, భవన నిర్మాణం అనుమతులపై చర్చించి గ్రామాన్ని అభివృద్ధి పరుచుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ పునః రుచ్చరణ తరగతులలో నేర్చుకున్న విషయాలను అమలు జరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రతి వార్డు మెంబర్ పై ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి పెంచలయ్య, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వృత్తి విద్యపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-పుల్లంపేట : మండల పరిధిలోని ఎపి మోడల్ స్కూల్‌లో ఇంటర్ చదువుతున్న విద్యార్థులు మండల కేంద్రంలోని సచివాలయం వద్ద వృత్తి విద్యపై అవగాహన సదస్సును నిర్వహించారు. విద్యార్థులకు లెర్న్డ్ స్కిల్ ఫర్ లైఫ్ కార్యక్రమం ద్వారా ఇండస్ట్రియల్ సందర్శనార్థం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపల్ లీలాశ్రీహరి తెలిపారు. విద్యార్థులకు కంప్యూటర్ స్కిల్స్‌పై సచివాలయ సిబ్బంది అవగాహన కల్పించారు. సచివాలయం నుంచి లబ్ధిదారులు పొందే కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాల నమోదుపై విద్యార్థులకు సచివాలయం సిబ్బంది తెలి పారు. ఈ శిక్షణ కార్యక్రమం 12 రోజులపాటు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పీడీ నీలకంఠరావు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఎలక్ట్రికల్ షోరూమ్ దగ్ధం

ప్రజాశక్తి-రాయచోటి టౌన్ : స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని కడప రోడ్డులో ఉన్న షేక్ ఆఫ్తాబ్ కు చెందిన ఎలక్ట్రికల్ షోరూం శుక్రవారం విద్యుత్ సర్క్యూట్‌తో దగ్ధం కావడంతో షాపులోని వస్తువులన్నీ కాలి బూ డిదయ్యాయి. బాధితుల కథనం మేరకు వివరాల్లోకి వెళితే రాయచోటి కు చెందిన షేక్ ఆఫ్తాబ్ గత రెండు సంవత్సరాలుగా ఎలక్ట్రికల్ షాప్ పెట్టుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. శుక్రవారం కావడంతో మధ్యాహ్నం ఆయన నమాజ్ కు వెళ్లగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు వ్యాపించి షోరూం మొత్తం కాలిపోయింది. వెంటనే స్థానికులు మంటలు అర్పే ప్రయత్నం చేయగా ఫలితం దక్కలేదు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు.అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోపే షాప్ లో ప్లాస్టిక్ వస్తువులు ఎక్కువ ఉండడంతో వస్తువులన్నీ కాలి బూడిదయ్యాయి. సుమారు 40 లక్షలకు పైగానే నష్టం వాటిల్లిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. జరిగిన నష్టాన్ని పరిశీలించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు అధికారులను కోరుతున్నారు.

క్రైం కార్నర్

ఘోర రోడ్డు ప్రమాదం

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఆర్‌టిసి బస్సు
ఇద్దరు డిగ్రీ విద్యార్థులు దుర్మరణం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

యశ్వంత్‌రెడ్డి (ఫైల్ ఫొటో)

అజయ్ కుమార్‌రెడ్డి (ఫైల్ ఫొటో)

కురబలకోట మండలంలో శుక్రవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. డిగ్రీ చదువుతున్న ఇద్దరు విద్యార్థులు ద్విచక్ర వాహనంలో వెళుతుండగా ఆర్‌టిసి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ముదివేడు ఎస్ఐ దిలీప్‌కుమార్ కథనం మేరకు.. తంబళ్లపల్లె మండలం మలిగివారిపల్లెకు చెందిన సుబ్బారెడ్డి కుమారుడు అజయ్ కుమార్ రెడ్డి (19) చట్లవారిపల్లి గ్రామానికి చెందిన వెంకటరెడ్డి కుమారుడు యశ్వంత్‌రెడ్డి(19) ఇద్దరు మదనపల్లి శ్రీనివాస డిగ్రీ కళాశాలలో రెండవ సంవత్సరం చదువు తున్నారు. సాయంత్రం కళాశాల అయిపోయిన తర్వాత కళాశాల వ్యాన్ డ్రైవర్ కు చెందిన ద్విచక్ర వాహనంలో స్వగ్రామానికి బయలుదేరారు. మార్గమధ్యంలోని దాదం వారిపల్లె వద్ద ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఇద్దరు విద్యా ర్థులు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాద ఘటన తెలుసుకున్న ముదివేడు ఎస్ఐ సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. సమాచారం అందుకున్న మృతుల కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకుని విగత జీవులుగా పడి ఉన్న బిడ్డలను చూసి కన్నీరు మున్నీరుగా విలపించారు. ఇద్దరు విద్యార్థుల మృతి తంబళ్లపల్లె మండలంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ముదివేడు పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఇద్దరిపై వరకట్న వేధింపుల కేసు నమోదు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : ఓ వివాహిత ఫిర్యాదు మేరకు ఇద్దరిపై వరకట్న వేధింపుల కేసు నమోదు చేసినట్లు టూటౌన్ ఎస్ఐ రవికుమార్ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు.. మదనపల్లె పట్టణం రామారావుకాలనీకి చెందిన రెడ్డిబూకు నాలుగేళ్ల కిందట బళ్లారి సమీపంలోని వసకోటకు చెందిన అల్తాఫ్‌తో వివాహమైందన్నారు. వివాహానంతరం మదనపల్లెలోని రామారావుకాలనీలో నివాసం ఉంటున్నారని వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారని చెప్పారు. అల్తాఫ్ ఆటోడ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడని చెప్పారు. భర్త, అత్త షాహీనాలు కొద్దిరోజులుగా రెడ్డిబూను అదనపుకట్నం కోసం వేధించడం, చిత్ర హింసలకు గురి చేస్తుండడంతో బాధితురాలు శుక్రవారం టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసిందని తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు భర్త, అత్తలపై వరకట్న వేధింపుల కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ఘర్షణ కేసులో పది మందిపై..

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రి, అత్యవసర విభాగంలో ఈనెల 16న రాత్రి రెండు గ్రూపులు బాహాబాహీకి దిగి పరస్పరదాడులు చేసుకున్నారు. ఆసుపత్రి సిబ్బంది భయభ్రాంతులకు గురై విధులకు ఆటంకం కలిగించారని ఫిర్యాదు చేయడంతో ఆస్పత్రి అవుట్ పోస్టు కానిస్టేబుల్ భాస్కర్ నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పది మంది పై న్యూసెన్స్ కేసు నమోదు చేశామని రెండవ పట్టణ సిఐ రామచంద్ర తెలిపారు. కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. గాంధీ పురానికి చెందిన శివ వర్గీయులు, శశి వర్గీ యులపై గొడవ చేసి దాడి చేయడంతో జిల్లా ఆస్పత్రిలో చికిత్సలకు వచ్చారు. ఈ సందర్భంలో రెండు గ్రూపులు ఆసుపత్రిలో ఎదురుపడి పరస్పర దాడులు చేసుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. ఆస్పత్రి వైద్య సిబ్బంది భయభ్రాంతులకు గురై ఆస్పత్రి అవుట్ పోస్టు కానిస్టేబుల్ భాస్కర్ నాయక్ కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అతను ఇచ్చిన ఫిర్యాదు పై పునీత్ కుమార్, రేణుక, రమణమ్మ, రవి, సంధ్య, శశి, శివమ్మ, నాగమణి, అరుణ్, గంగులమ్మలపై న్యూసెన్స్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు.

అన్నపై తమ్ముడు దాడి

ప్రజాశక్తి-కలికిరి : అన్నపై తమ్ముడు దాడి చేసి గాయపరిచిన సంఘటన కలికిరిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మండంలోని గుండ్లూరు గ్రామం, గల్లావారిపల్లిలో నివాసమున్న జి.పెద్ద రెడ్డెప్ప శుక్రవారం ఉదయము తమ జాయింటు భూమిలో గల బోరు వద్దకు వెళ్ళగా, అతని తమ్ముడు జి.చిన్న రెడ్డెప్ప బోరులో నీకు భాగం లేదని ఘర్షణ పడ్డారని అన్నారు. ఇద్దరి మధ్య వాదోపవాదాల్లో కట్టెతో అన్న పెద్దరెడ్డెప్ప ఎడమ చేయి, ఎడమ కాలుపై కొట్టి గాయపరిచాడని అన్నారు. బాదితుడి అరుపులు విన్న చుట్టుపక్కల గ్రామస్తులు వచ్చి తమ్ముని బారి నుంచి అన్నను విడిపించి, కలికిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారని అన్నారు. చికిత్స పొందిన అనంతరం జి .పెద్ద రెడ్డెప్ప కలికిరి పోలీసు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు ఇవ్వగా ఎఎస్ఐ మధుసూదనాచారి కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.